PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	పోస్టుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సర చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
3 మాసములు	6-50	7-80

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 22-5-1973 Regd.H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 60 సంచిక 49 6 పేజీలు వెల 16 పైసలు

త్వరలో! గౌరీశంకర్ పిక్చర్స్
తల్లికోడుకులు
కథ-మాటలు-పాటలు-దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి BA
నిర్మాతలు: గుమ్మడి వీరయ్య, రాజునేని కోటేశ్వరరావు
అందం: తిరుపతి రామం

లక్నో యూనివర్శిటీలో దహనకాండ: కొన్ని భవనాలు భస్మీపటలం

పరిస్థితి అదుపుకై సైన్యానికి పిలుపు

లక్నో, మే 21: బ్రిటిష్‌వారు భారత్ నుంచి వైదొలగేవరకు అవుద్ భూస్వాములకు అధ్యయన కేంద్రంగా వెలసిన లక్నో విశ్వవిద్యాలయ భవనాలు కొన్ని నేటి ఉదయం దహనకాండకు గురిఅయి భస్మీపటలమైనవి.

మధ్యాహ్నం వరకు మంటలు చెలరేగుతునే వున్నాయి. సైన్యాన్ని పిలిపించి ఆవరణలో పహరా పెట్టారు.

విశ్వవిద్యాలయానికి చెందిన మొగల్‌నమూనాలోవుండే కానింగ్ కళాశాల భవనాలు, కాషీయర్లు, ప్రాక్టార్లు, పరీక్షా కేంద్రపు కార్యాలయాలు పూర్తిగాకాని, పాక్షికంగాకాని దగ్ధమైనవి.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని కార్యాలయానికి కూడా నిప్పంటుకున్నది కాని ఆయన గది మాత్రం దెబ్బతినలేదు.

లక్నో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని కార్యాలయం, రిజిస్ట్రార్ కార్యాలయం సహా నేటి ఉదయం విశ్వవిద్యాలయం భవనాలు కొన్ని దహనకాండకు గురి అయి దగ్ధమయ్యాయి.

నేటి మధ్యాహ్నానికి కూడా మంటలు ఇంకా చెలరేగుతూనే ఉన్నాయి. సైన్యాన్ని పిలిపించి ఆవరణలో పహరా పెట్టారు.

విశ్వవిద్యాలయం ఆవరణ అంతా అగ్ని మాపకయంత్రాల రొద వైర్‌లెస్ యంత్రాల అక్షరబడిన సైనిక శకటాలు చప్పుడు వినవచ్చింది. ఆటోమెటిక్ రైఫిల్‌తో సైనికుడు నీటిమయమైన రోడ్డుపై నిలబడి ఉన్నాడు. విశ్వవిద్యాలయానికి ఒక వైపక్క చెట్టు నీడన సైనిక శకటాలు నిలిచివున్నాయి.

పరీక్షా కార్యాలయం నుంచి ఎత్తుకుని రాబడిన బహుశా పరీక్షల సమాధాన పత్రాలు విశ్వవిద్యాలయం ఆవరణ అంతా చెల్లాచెదురై పడిపోయి ఉన్నాయి. ఆ ప్రాంతం అంతా సాగమయమై కళ్ల నీరు తెప్పించింది.

విశ్వవిద్యాలయంలో మంటలు చుట్టుకొనగానే, మార్చిలో పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు తమతో హాస్టల్లు విడిచి బయటకువచ్చేశారు. 'మదన్‌మోహన్‌జీ కామేతా సందర్భంగా విశ్వవిద్యాలయానికి సెలవు.

గత 15 రోజులలోను విశ్వవిద్యాలయం భవనాలకు నిప్పు అంటుకొనడం ఇది రెండవ సారి. మే 15వ తేదీన పోస్టు గ్రాడ్యుయేట్ కామర్స్‌బ్లాక్ మరికొన్ని భవనాలు దగ్ధమైనవి.

అప్పటి నుంచి కొన్ని వందల మంది రాష్ట్ర సాయుధ కానిస్టేబిల్స్ (పి. ఎ. సి.) ఆవరణలో కావలా ఉన్నారు. పరిస్థితి చక్కబడడంతో గత కొద్ది రోజుల నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు.

— — ౦:౦ — —

"బహుశా ఆయన బన్సు లేవన్నా అడుగుతున్నాడేమో!"

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 21: నేటి అత్యధిక ఉష్ణోగ్రత 101.1 డిగ్రీలు పారిస్.

ఢిల్లీ కార్పొరేషన్‌కు ఉప ఎన్నికలు

కాంగ్రెస్, జనసంఘ్ అభ్యర్థులు తిరిగి ఎన్నిక

న్యూఢిల్లీ, మే 21 : ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌కు నిన్న జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్, జనసంఘం పార్టీలు తమ తమ స్థానాలను నిలుపుకున్నారు.

షాదీపూర్‌వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ భగవాన్‌దాస్ వర్మ జనసంఘ్ అభ్యర్థి శ్రీ రాం స్వరూప్ అగర్వాల్‌ను సుమారు 2500వోట్ల తేడాతో వోడించి,కార్పొరేషన్‌కు తిరిగి ఎన్నికయ్యారు

బజార్‌రోడ్ ప్రాంతంలో జనసంఘం అభ్యర్థి శ్రీ మదన్‌లాల్ కపూర్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అభిమనుసైనీపై సుమారు 1700 వోట్ల తేడాతో నెగ్గారు.

శ్రీ వర్మ ఇదివరకే కార్పొరేషన్‌కు ఎన్నికయ్యారు కాని ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీలో జరిగిన వూడ్పుపని వారి సమ్మె సందర్భంగా ఒక జనసంఘం కౌన్సిలర్ చేసిన సవాల్‌పై శ్రీ వర్మ రాజీనామాచేసి తిరిగి పోటీ చేశారు.

బజార్‌రోడ్‌కు చెందిన జనసంఘ కౌన్సిలర్ పృథ్వీనాథ్‌శర్మ మరణించడంవల్ల ఉప ఎన్నిక జరిగింది.

కార్పొరేషన్ జనసంఘం ఆదీనంలో ఉంది.

దిండిగల్‌లో అణ్ణా డి. ఎం. కె. అభ్యర్థి ఆధిక్యం

మధురై, మే 21 : దిండిగల్ లోక్‌సభ ఉప ఎన్నికలో అన్నా డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ మాయాతేవర్ గెలుపొందగల సూచనలు కనిపిస్తున్నవి.

పోలు జరిగిన 5.05 లక్షల వోట్లలోను 40 శాతం వోట్లు లెక్కింపు జరగడంతో శ్రీ తేవర్‌కు 60 వేల వోట్ల మెజారిటీ ఉంది. ఆయన తరువాత రెండవ అభ్యర్థిగా సంస్థా కాంగ్రెసుకు చెందిన శ్రీ ఎన్. ఎస్. వి. చిత్తన్, మూడవ అభ్యర్థిగా డి. ఎం. కె. అభ్యర్థి శ్రీ ముత్తురామలింగం ఉన్నారు. కొత్త కాంగ్రెసు అభ్యర్థి, మరి అయిదు గురు ఇండిపెండెంట్లు చాలా తక్కువ వోట్లలో ఉన్నారు.

నీటికోసం విజయవాడ పౌరుల ఆవస్థ.

నీళ్ళ కొళాయిల్లో వేగాన్ని పెంచే ఏర్పాట్లు

విజయవాడలో 6 ప్రాంతాల అధికార్లచే ప్రారంభోత్సవం

విజయవాడ, మే 21 : 'విజయవాడలో వేసవికాలం పంపులలో నీరు రాక ప్రజల బాధ వర్ణనాతీతం. కాని దీనిని చాలావరకు తొలగించే విధంగా అధికారులు నీటిగొట్టాల్లో నీటి వేగాన్ని ఎక్కడికక్కడ స్థానిక యంత్రాల సహాయంతో పెంచటానికి ఏర్పాట్లు చేశారు. ఇంతచేసినా ఇళ్లల్లో నీటి వాడకానికి కొన్ని యిబ్బందులుంటాయి. వీధుల్లో పంపులకు ఎవరో తలకాయలుతీసి పట్టుకుపోతుంటారు. నీరు ధార ప్రవాహంలా పోతూనే వుంటుంది. కొందరు పంపులకేత్రిప్పుతూ బోరింగు పంపు బిగించి కొట్టేస్తూవుంటారు. మరి కొన్నిళ్లలో మ్యునిసిపల్ పంపులకే విద్యుత్ యంత్రాలు బిగించి పోవర్‌హెడ్ టాంకులలోకి నీరు పట్టేస్తూంటారు. వీధి పంపులకు కాలవరి మితిమనుపరించి నీరు ఇవ్వటం, ఇండ్ల పంపులు ఎక్కువగా వున్న ప్రాంతాలలోనైనా అధికారులు చేయదగ్గ పని. పోతే నేటి ఉదయం విజయవాడలో మొత్తం ఆరు బూస్టర్ స్టేషన్లనుపెట్టి, నీటి వేగాన్ని స్థానికంగా వున్న కొళాయిలకు ఎక్కువ చేశారు. వీటికి వించి పేటలో జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, గాంధిపార్క్ వద్ద ఎస్. ఇ. శ్రీ పున్నయ్య, విద్యాధరపురంలో పట్టణ స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. పి. రావు, పూర్ణానందంపేటలో ఎస్. ఇ. శ్రీ సి. సుధాకరరావు, గాంధినగర్ రిజర్వాయర్‌వద్ద డి. ఆర్. ఒ. శ్రీ ఎన్. నారాయణన్, చుట్టుగుంటవద్ద ఎడ్. పి. శ్రీ కె. వి. వి. సుబ్రహ్మణ్యంల ప్రారంభోత్సవం చేశారు. నిన్న గాంధినగరం, సత్యనారాయణపురంలో కొంతభాగం, సీతన్నపేట ముప్పగు ప్రాంతాలలో ప్రజలు నీళ్లకు వద్ద యారాన వర్ణనాతీతం. మ్యునిసిపల్ అధికారులు నీటి టాంకర్‌లను పంపించినప్పటికీ, సామాన్య గృహిణులు, రాత్రి పంపులలో నీళ్లు వచ్చేదాకా చాలా యిబ్బంది పడ్డారు. నేటి ఉదయం అట్టి వారందా పంపులలో మామూలుకన్నా వేగంగా నీరొస్తున్నదన్న సంతృప్తిని, నిన్నటిలేమి భరించినకారణంగా, అవసరమైనకన్నా ఎక్కువే ప్రదర్శించారు. విజయవాడలో నీటి సరఫరా వ్యవస్థ ఈమాత్రం శ్రద్ధ వహించిన అధికారులు అభినందనీయులు.

విజయవాడలో పంపు దగ్గర కొట్లాట దొమ్మీగా మారిన వైనం

విజయవాడ, మే 21 : నిన్న సాయంకాలం గాంధి నగరంలో ఒకవీధి పంపుదగ్గర తగాదా దొమ్మీగామారి రెండువర్గాలవారు పరస్పరం కొట్టుకున్న ఫలితంగా ఒక వ్యక్తి గాయపడి ఆసుపత్రిలో చేర్పబడ్డట్లు పోలీసువర్గాల ద్వారా తెలిసింది. స్త్రీలు పురుషులు కూడా నిన్నటి మధ్యాహ్నం చేతికందిన చిన్నచిన్న ఆయుధాలతో కొట్టుకుంటూండగా పోలీసులు అక్కడికి వచ్చి పరిస్థితిని ప్రశాంతపరిచే యత్నం చేశారు. ఈ సందర్భంలో ముగ్గుర్ని అరెస్టు చేశారు.

రాజమల్లు ప్రభృతుల సంయుక్త ప్రకటన

16 మంది తెలంగాణా సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21 : అందరికీ ఆమోదకరమైన పరిష్కారానికి తీవ్ర అన్వేషణ జరుగు తున్నప్పుడు ప్రాంతీయసంఘం అధ్యక్షులు, మరి ఏడుగురు మాజీ—మంత్రులు చేసిన ప్రకటన దురదృష్టకరం, విపరీతకారణం అని శాసన మండలి సభ్యులు శ్రీ గోవిందసింగ్, శ్రీ వి. నరసింహారావు మరి 14 మంది శాసన సభ్యులు నేడొక ప్రకటనలో తెలియ జేశారు.

వ్యక్తిగతంగానైనా, సమిష్టిగానైనా అలాంటి ప్రకటన చేయటం గర్హనీయమని, వివిధ వర్గంతో సంప్రతింపులు చేయటానికి అని తోడ్పడవని కూడా ఖండించారు.

ఆసా—మాసి ప్రకటనతెలుపుటంటివైనా ఈ సమయంలో చేయడం తెలంగాణాలోని శాంతియుత పరిస్థితి ధ్వంసం చేయగలదని వారు హెచ్చరించారు. ఉభయ ప్రాంతాల ప్రజలు ఒకరి ఆశలను అంతస్తులను ఒకరు గౌరవించి మన్నించగలిగిన నాడే స్థిరమైన సమైక్య రాష్ట్రం సాధ్యమని తాము నమ్ముతున్నామని వారు తెలియ జేశారు.

పై ప్రకటన పై సంతకాలు చేసినవారిలో శాసన సభ్యులు సర్వశ్రీ వి. రాజేశ్వరరావు, జి. ఈశ్వర్—ఎస్.లబ్బీ నారాయణ—సమిత్రాదేవి, దుగ్గినేని వెంకట్రావమ్మ, ఎస్. జగన్నాథం వి. వంకమ్మ, ఎల్. నారాయణ, నాగం కృష్ణ, కాసని నాథయ్య, సి. ధర్మారెడ్డి, ఎం. శ్రీనివాసరావు, సంతోషచక్రవర్తి పీచుపురి కాశయ్య వున్నారు.

శ్రీ ఎస్. వి. వాగిరెడ్డి సమర్థన

తెలంగాణా ప్రాంతీయసంఘం అధ్యక్షులు మరి ఏడుగురు మాజీ—మంత్రులు సమైక్య రాష్ట్రం వుండటానికి చేసిన ప్రకటనను శాసన సభ్యుడు శ్రీ ఎస్. వి. వాగిరెడ్డిహర్షిస్తూ ఒక ప్రకటన చేశారు. ముల్కీ నిబంధనలు, ప్రాంతీయ సంఘం ప్రత్యేకబడ్జెట్టు, ఇతరమైన పేరు ఏర్పాట్లు వెంటనే రద్దు కావాలని వారు అందులో చెప్పినందువల్ల ఆంధ్రులకు అంత ఆశ దానిలో కలగలేదని ఉభయ ప్రాంతాలలో సమైక్య వాదులు ముందు ఏకమైతే ప్రత్యేక వాదుల సంతతరువాత మాట్లాడ వచ్చని ఆయన అన్నారు సమైక్యవాదులలో కలిసి సమాన స్థాయిలో మాట్లాడితే తెలుగు ప్రజలంతానమంగా సమైక్యంగా బతకవచ్చని ఆయన చెప్పారు. పరస్పరం ఒకరి భావాలు ఒకరు గ్రహించి, షరతులు లేకుండా సమైక్యతను తెలంగాణా నాయకులు అంగీకరించాలని ఆయన అన్నారు. రాష్ట్రపతిపరిపాలన పొడిగించటానికి ప్రజల కష్టాలు తీరటానికి ఇది అవసరమన్నారు. ఇప్పుడుపుండే అడ్డుగోడలన్నీ పోవాలనిఆంధ్రులంతా మరల కోరాలన్నారు. ఇంకా షరతులు, నిర్బంధాలు, అధిక సౌకర్యాలు కోరదారైనా పుంటే భావితరులవారు వారి నెప్పటికీక్షమించరని ఆయన హెచ్చరించారు.

సతారాలో స్పెషల్ రిజర్వు పోలీసుల గస్తీ

పూనా, మే 21 : సతారాలో కూర గాయల మార్కెట్, గాంధి చౌక్ ప్రాంతాలలో నిన్న అర్ధరాత్రి దహనకాండ జరిగిన తరువాత ప్రదర్శనలను పోలీసులు భగ్నం చేసిన పిదప నేడు స్పెషల్ రిజర్వు పోలీసులు నగరంలో గస్తీ తిరుగుతున్నారు.

జనసంఘ్ ఎం. ఎల్. ఏ. అరెస్టు

పాట్నా, మే 21 : జనసంఘం ఎం. ఎల్. ఏ. శ్రీ చండీశ్వర్‌ప్రసాద్, మరి అయిదుగురు ఒక గ్రామంలో గోధుమ సేకరణను నిరోధించినందుకు అరెస్టు చేయబడ్డారు. రైతులను వర్తకులను గోధుమలు బట్వాడా చేయవలదని వీరు ప్రబోధించారట.

ఉద్యమాన్ని తీవ్రతరం చేసే సూచనలు: జిల్లా సంఘాలకు కాంగ్రెస్ కార్యాచరణసమితి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21: ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి జిల్లా సంఘాలు వచ్చే వారంలో సమావేశాలు జరిపి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఉద్యమాన్ని తీవ్రతరంచేసే సూచనలు చేయాలని ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ సమితి శ్రీ డి. మునిస్వామి అధ్యక్షతను నిన్న ఇక్కడ సమావేశమై తీర్మానించింది. 12 మంది సభ్యులలో ఐదుగురు హాజరయ్యారు. జిల్లా సంఘాల సూచనలు వచ్చాక కేంద్ర సమితి సమీక్ష చేస్తుంది.

తీవ్రతర ఆందోళన: వైద్యసిబ్బంది నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21 : ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం హైదరాబాద్ శాఖా మండలి డాక్టర్ రాజమల్లయ్య అధ్యక్షతన సమావేశమై, ఉద్యోగుల ఫిర్యాదులు,కోర్కెల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఈ వైఖరివల్ల ఏప్రిల్ 26వ తేదీ నుంచి ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు సాగించవలసి వస్తున్నదని మండలి పేర్కొన్నది.

ఉద్యోగులను బెదిరించడానికి, వారిపై పగతీర్చుకోడానికి కొందరు అధికారులు వారిని యిబ్బందులు పెడుతుండడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఈ వైఖరి కొనసాగితే ఉద్యోగులు అలాంటి అధికారులకు వ్యతిరేకంగా తీవ్రమైన ఆందోళన జరపవలసి వస్తుందని మండలి హెచ్చరించింది.

వైద్య ఉద్యోగులకు క్రేడ్ యూనియన్ హక్కుల గుర్తింపు, అన్ని స్థాయిలలో దీర్ఘకాలంగావున్న ఫిర్యాదులన్నింటి తక్షణపరిష్కారం ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడానికి ఫిర్యాదుల సంఘం పునరుద్ధరణ, కార్యనిర్వాహకుల బదిలీల రద్దు కోరుతూ మే 26 నుంచి అన్ని ఆస్పత్రుల ముందు ప్రదర్శనల ద్వారా ఆందోళనను తీవ్రతరం చేయాలని మండలి నిశ్చయించింది. దీనివల్ల నూడా ఫలితం లేకపోతే, ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను సాధించుకోవడానికి అన్ని ఆస్పత్రులలో సమ్మెకు పథకం వేయాలని కూడా మండలి నిశ్చయించింది.

పైప్‌రైటింగ్ లోయర్ పరీక్షా ఫలితాలు

(5, 6 పేజీలలో)

టి. టి. కె. ఆరోగ్యం మెరుగు

మద్రాసు, మే 21 : కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతున్నదని నేటి ఉదయం ఆయన నివాసంనుండి వెలువడిన వైద్యుల ప్రకటన తెలుపుతున్నది.

ఆయన గుండె పరిస్థితి మెరుగుపడిందని, అయితే ఆయన చాలా నిస్త్రాణగా, బలహీనంగా వున్నారని వైద్యులు ప్రకటించారు. పూర్తి విశ్రాంతి తీసుకోవలసిందిగా సలహా ఇవ్వబడింది.

బీహార్‌లో ఎండదెబ్బకు 98 మంది మృతి

పాట్నా, మే 21 : బీహారులో ఎండ దెబ్బకు నేటి వరకు మొత్తం 98 మంది మరణించారు.

వారిలో గయ జిల్లాలో 35 మంది, పాలమౌ జిల్లాలో ఆరుగురు, డెవేసు జిల్లాలో 20 మంది, నవాదా జిల్లాలో 19 మంది, హజారీబాగ్, రాంచి జిల్లాల్లో నరుసగా 14 మంది, నలుగురు మరణించారు.

పెళ్లి ఊరేగింపుపై దాడి: 9 మందికి గాయాలు

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, మే 21 : ఒక కులానికి చెందిన కొందరు వ్యక్తులు నిన్న రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత పాత బస్తీలోని రీన్ బజార్ ప్రాంతంలో సేక్ ఫైజ కాలనీ వద్ద మరొక కులంవారు జరిపిన పెళ్లి ఊరేగింపుపై దాడి జరుపగా వరుడు, ముగ్గురు కానిస్టేబుల్స్ సహా 9 మంది గాయపడ్డారు.

ఊరేగింపు నిన్న రాత్రి 11.30 గంటలకు జరిగింది. ఊరేగింపు సాగుతుండగా, మరొక కులానికి చెందిన 25 మంది దాడి చేసి ఊరేగింపు చెదరగొట్టారని, ఫలితంగా వరునితో సహా ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఆ సందర్భంగా ముగ్గురు కానిస్టేబిల్స్ గాయపడ్డారు. ఈ అల్లర్లికి కారకులయిన వారిలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయటం జరిగింది. మిగతా నేరస్తుల కోసం గాలింపు జరుగుతున్నది.

ఈ సంఘటన దరిసిలా రీన్‌బజార్ ప్రాంతంలోను, పరిసరాలలోను ఉద్రిక్త పరిస్థితి ప్రవర్తిల్లుతున్నది. దుకాణాలు మూసివేయబడ్డాయి.

ఆ ప్రాంతంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటయింది. నిరంతర గస్తీ జరుగుతున్నది. పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. విజయరామారావు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ బాబ్జీ రోజంతా అక్కడ ఉండి తిరిగి అల్లరి చెలరేగకుండా ఆవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పోలీసు కమిషనర్ శ్రీ అబ్దుల్‌సలామ్ ఖాన్, ఇతర సీనియర్ పోలీసు అధికారులు వెంటనూనా ఆ ప్రాంతం పర్యటించి, స్థానికులకు ధైర్యం కలుగజేశారు.

బియ్యం రేషనింగ్ వార్త ఖండన

హైదరాబాద్, మే 21 : జంటనగరాలలోను, కొన్ని ఇతర ప్రాంతాలలోను నవంబర్ 1 నుంచి బియ్యం రేషనింగ్ పెడతారని కొన్ని పత్రికలు చేశాయని, ఇంతవరకు అలాంటి నిర్ణయం ఏమీ జరగలేదని, ప్రభుత్వము ప్రకటించిందికె

హైదరాబాద్‌నుంచి మైక్రోవేవ్ మార్గాలనిర్మాణం దాదాపు పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21 : హైదరాబాద్‌సహా రాష్ట్రంలోని ముఖ్యమైన జిల్లాలు, పర్యాటక కేంద్రాలతోను, భారత్‌లోని కొన్ని పెద్ద నగరాలతోను కలపడానికి కొంతకాలం క్రిందట రాష్ట్రంలో చేపట్టబడిన మైక్రోవేవ్ కోలక్సిల్ మార్గ నిర్మాణం అత్యధిక భాగం పూర్తయింది.

36 లక్షల రూపాయల ఖర్చుతో 3వందల సరూ క్యాబ్‌లంతో (ఛానెల్స్‌లో) నిర్మించబడిన విజయవాడ— తెనాలి— గుంటూరు మైక్రోవేవ్ మార్గం గడచిన ఆగస్టులో ప్రారంభించబడింది. కాగా 3 వందల ఛానెల్స్‌గల హైదరాబాద్— వరంగల్ మార్గం ప్రస్తుతం పరీక్షలో వున్నది. త్వరలో యిది అమలులోకి తేబడుతుంది.

సికింద్రాబాద్— సాలూర్— పూనామధ్య 550 కిలో మీటర్ల పొడవు, 960ఛానెల్స్‌గల మైక్రోవేవ్‌కోఆక్సిల్ మార్గం తుది పరీక్ష ప్రస్తుతం జరుగు తున్నది. ఆరు మాసాలోగా యిది అమలులోకి తేబడుతుంది.

మైక్రోవేవ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ హెచ్. పి. వాగిల్ పేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ సుదీర్ఘ మార్గ నిర్మాణానికి 180 లక్షల రూపాయల ఖర్చవుతుందని తెలిపారు. బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ (ఐ. టి. ఐ.) ఉత్పత్తి చేసిన పరికరాలతో దీనిలోని నిర్మించబడుతున్న తొలిమార్గం యిదేకాగలదని అయన చెప్పారు.

మొత్తం పని పూర్తయింతర్వాత ఆపరేటర్ల శిక్షణం హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు మారుతుంది, జూన్ నుంచి అక్కడ తాము ట్రైనీలుగా పని చేయడం ప్రారంభిస్తామని అయనతెలిపారు.

బొంబాయి — పూణె — ముంబాయి— విశ్వనగరం — ప్రవేశద్వారం, బెంగుళూరు— బెంగుళూరు — మద్రాసు మధ్య 18ఛానెల్స్ గల మరొక మార్గం పని ఈ వరకే ప్రారంభమైందని శ్రీ వాగిల్ చెప్పారు.

దీనికి 934 లక్షల రూపాయల ఖర్చవుతుంది. హుబ్లీ నుంచి పరికరాలు దిగుమతి చేసుకోబడతాయి. వాటికి ఆర్డర్లివ్వడం జరిగిపోయింది. మూడు నాలుగు సంవత్సరాలలో పనిపూర్తి కాగలదని భావించబడుతున్నది.

మద్రాసు — తిరుపతి మార్గం పని చేపట్టబడిందని శ్రీ వాగిల్ చెప్పారు. ఇందులో 3 వందల ఛానెల్స్ వుంటాయి. తిరుపతిపై రిజిస్ట్రేటర్ వుంటుంది. ఒక ఏడాదిలో ఈ పని పూర్తి కాగలదని భావించబడుతున్నది. దీనికి 40 లక్షల రూపాయల ఖర్చవుతుంది.

రాయపేల్లిగూడెం— భీమవరం— సాలకొల్లు మధ్యేమార్గ నిర్మాణం త్వరలో చేపట్టబడుతుంది. దానిలో కూడా 3 వందలఛానెల్స్ వుంటాయి.

శాస్త్రీయ, సాంకేతిక ప్రణాళికలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే 21 : జాతీయ ప్రణాళికలో భాగంగా పరిశ్రమలు, సాంకేతిక ప్రణాళికలో వ్యవసాయం రంగం అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం యివ్వబడుతుందని కేంద్ర పారిశ్రామిక కార్యదర్శి, పరిశ్రమలు సాంకేతిక కార్యదర్శి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నే చెప్పారు.

పరిశ్రమలు, సాంకేతిక ప్రణాళిక ధృక్పథానికి సంబంధించిన జనవ ప్రాంతీయ సదస్సులు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేసి ప్రసంగిస్తూ, వ్యవసాయం అభివృద్ధి చెందకపోతే ఇతర రంగాలలో చేసిన మంచిదనుకు పేరుగడించిన సాధ్యంకాదనీ, అందువల్ల, వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసి వస్తుందని చెప్పారు.

పరిశ్రమలు, సాంకేతిక ప్రణాళిక ఆర్థికాభివృద్ధి అక్టోబర్ 31 వ తేదీకి సిద్ధమవుతుందనీ, అయితే ఒ తరువాత మా ప్రణాళికలో మార్పులేమీ ఉండవని దీని అర్థమనీ ఆయన అన్నారు. సూచనలు చెప్పాలంటే ప్రణాళిక సంబంధించి ఎప్పుడూ సమస్యలు ఉనుకుంటూ, అవసరమైతే మార్పులు చేయాలన్నారు.

వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన సరళీకరణ కార్యక్రమాలలో నూనె విత్తుల పప్పుల మొదలైనవాటికి సంబంధించిన సరళీకరణ, బియ్యం తయారీలో మార్పులు, నిర్మాణం సరళీకరణ, కర్మాగారాలు ఏర్పాటు చేసే విధానం ఉండవలసిన క్రి సుబ్రహ్మణ్యం చెప్పారు.

కన్న బిడ్డ కన్నా ఎక్కువగా పెంచుకున్న నా మరిది యింత గొప్ప వాడయ్యాడంటే నా కింకేం కావాలి? చూడండి!!

దీప్తి ఇంటర్‌నేషనల్
దేశోద్ధారకులు
దా॥ యు. విశ్వేశ్వరరావు ఆలూరి భైరవరావు కథ

సంసారంలో సుఖంత్రోవాళ్లను, సమస్యలు తెలివిగా విముఖోత్తేవాళ్లను శరణ్యం సమువ్రతీరాలేగా?

మే 24 విడుదల

విజ్ఞాన వినోదాల కలయికగా రూపొందిన మేలి రకం అత్రం!

శ్రీ మీనాక్షి ప్రొడక్షన్స్
ధనమా? దైవమా?
నిర్మాత నిర్మాత మీనాక్షి

ఆంధ్రసచిత్ర వారపత్రిక చదవండి!

కావలెను

విశ్వభారతి విద్యా నికేతన్ (ప్రైవేటు విద్యా సంస్థ) బి. ఇడి. టీచర్సు, సెకండరీ గ్రేడు టీచర్సు కావలెను. లఘ్వ శ్రీ స్వయముగా వచ్చి మాట్లాడవలెను.
పి. శ్రీనివాసరావు, ప్రిన్సిపల్, గుడివాడ, కృష్ణాజిల్లా.

ప్రకటన

మహారాజ వరప్రసాదరావుకు! నీవు ఇంటికి వదలినెల్లి నెల సుమారు కావస్తున్నది. నీవు ఎక్కడయున్నదీ మాకు తెలియలేదు. నీ తల్లి దెంగతో వున్నది గాన నీవు వెంటనే ఇంటికి రాకోర్తాను.
అమలాపురం, నీ తండ్రి వెంకటరమణ, 19—5—73 (గోల్డు స్మిత్)

వేలం అమ్మకం

డైరెక్టర్, ఇన్‌ఫర్‌మేషన్, పబ్లిక్ రిలేషన్స్ అండ్ టూరిజం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి రాష్ట్ర ప్రకాశం గాంధిభవన్‌కు ఎదురుగనున్న పాత ఇన్‌ఫర్మేషన్ భవనం వద్ద 22.5.73 తేదీన సైకిళ్ల వేలం అమ్మకం జరుగును. ఎం. యూనుస్, గవర్నమెంటు & పబ్లిక్ ఆస్పత్రి, పుట్లబావులి, హైదరాబాదు, ఫోన్ : 52044.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును. ప్రాస్పెక్టస్‌కు రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, 27—1—24, ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, చిత్ర వారపత్రిక మరియు బొరతు అను వారి స్వంత బాధ్యతపై నిర్వహించు టాకీస్ న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ద్రాక్షారామం	తూర్పు గోదావరి
గోపన్నపాలెం	పశ్చిమ గోదావరి
తుమని	గుంటూరు
తుమ్మపూడి	"

మేనేజరు, ఆంధ్రపత్రిక.

వీలునామా ప్రకటన

రామచంద్రపురం తాలూకా కూర్మాపురం గ్రామ కాపురస్థులు వట్టికూటి వీరవెంకన్న గారి కుమారుడు వట్టికూటి బాపినీడు తన తాలూకు కూర్మాపురం గ్రామంలోని ఆస్తులను గురించి తేది 5—12—70 ఒక వుయిలునామా వ్రాయించి 2—3—73 తేదీన కూర్మాపురం గ్రామంలో మరణించినట్లు చెప్పుచూ సదరు వీలునామాను 9—5—73 తేదీన అతని పినతండ్రి కుమార్తె శ్రీమతి పర్వతిని సప్తమహర్షులు రిజిస్ట్రేషన్ నిమిత్తం యీ ఆఫీసులో దాఖలు చేసి వున్నారు. సదరు వీలునామా వుత్పత్తి విషయమై ఈ ఆఫీసులో 17—6—73 తేదీన విచారణ జరుగును గాన ఆక్షేపణలు ఎవరైనవున్న ఎడల వారివారి సాక్షి సాధనములతో డాక్యుమెంట్లతోపాటు హాజరుకావలెనని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
అధికార్ల నాగాయణ రావు, సబ్ రిజిస్ట్రారు, రామచంద్రపురం, తి 19—5—1973

విశాఖపట్నం జిల్లాపరిషత్తు
పెండరు నోటీసు

విశాఖపట్నం పోర్టు లేదా రైలుస్టేషను నుండి విశాఖపట్నం జిల్లా పరిషత్తు ఆఫీసు నందలి కేర్సు గోదామునకునూ, అచటినుండి జిల్లాలోగల వివిధ పంచాయితీ సమితులకునూ కేరుపుడ్ కమాడిటీస్ రవాణా పనులు ఆయా గిడ్డంగులలో లోడింగు, అన్‌లోడింగు మరియు పేర్చి పెట్టు పనులతోగూడ చేయుటకు లారీ యజమానులనుండి 2—6—73 తేదీ సాయంకాలము 4 గంటవరకు కోటేషన్ పెండరు కోరబడుచున్నది. ఇందుకు సంబంధించిన పెండరు పత్రములు కావలసిన వారు విశాఖపట్నం జిల్లా పరిషత్తు ఆఫీసు నుండి నెట్టు 1 కి రు. 5—15 పైసలంతున "విశాఖపట్నం జిల్లా పరిషత్తు జనరలు ఫండునకు" జమకట్టబడిన చలానా రూపములో చెల్లించి పొందవచ్చును. పెండరు షెడ్యూళ్లు 20—5—73 తేదీ నుండి 2—6—1973 మధ్యాహ్నం 1 గంటవరకు విశాఖపట్నం పరిషత్తు ఆఫీసునుండు విక్రయింపబడును. దాఖలైన పెండర్లు 2—6—1973 తేదీసాయంకాలము 5 గంటలకు ఆ సమయములో హాజరైయున్న పెండరర్ల సమక్షమున జిల్లాపరిషత్తు కార్యదర్శి వారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని జిల్లా పరిషత్తు ఆఫీసునందు తెరవబడును.
(సం.) వి గురుస్వామి, కార్యదర్శి, జిల్లా పరిషత్తు, విశాఖపట్నం. తేది 16.5.73.

టిడిపి కాల్పుల కేసు: లస్కర్ సింగ్ సాక్ష్యం

తాలూకా మేజిస్ట్రేటు శ్రీ రాజాపాలే కాల్పుల ఉత్తర్వుపై సంతకం చేశారు

(స్వకీయ విలేకరి)

కడప, మే 19: తాలూకా మేజిస్ట్రేటు శ్రీ రాజాపాలే కాల్పులకు సంబంధించిన ప్రొఫార్మాపై సంతకం చేశారని స్పష్టంగా చెప్పినట్లు పి. ఆర్. పి. డి. ఎస్. పి. శ్రీ లస్కర్ సింగ్ సోమవారం న్యాయ విచారణ సంఘం ముందు (ఏప్రిల్ 25న) సాక్ష్యమిస్తూ చెప్పారు.

ఆయన తమ సాక్ష్యంలో యింకా యిలా చెప్పారు: శ్రీ యస్. పి. యస్. నెగి తాలూకా మేజిస్ట్రేటు శ్రీ రాజాపాలుకు లాఠీ చార్జీకి ఉత్తర్వు జారీ చేసిన ప్రొఫార్మాను అప్పచెప్పడం జరిగింది. శ్రీ రాజాపాల్ అందులోనే లన్ని ఖాళీ స్థలాలను పూరించి, లాఠీ చార్జి చేయవలసినదిగా ఆదేశించినారు. ఈ విషయాన్ని నేను యిచ్చిన ఎగ్జిబిట్ జి—35లో రాయబడియున్నదే వాస్తవము. హైదరాబాదులో మార్చి 23 వ తా. జి. పి. సమక్ష ప్రదర్శించినప్పుడు శ్రీ నెగి లాఠీచార్జికి సంబంధించిన ప్రొఫార్మాను తిరిగా శ్రీ రాజాపాల్‌కు అప్పచెప్పినట్లు నేను తెలియచేసినాను. తాలూకా మేజిస్ట్రేటు శ్రీ రాజాపాల్ కాల్పులకు సంబంధించిన ప్రొఫార్మాను వ్రాయలేదని చెప్పడం సరికాదు. కాల్పులు జరుగుతున్న సందర్భంలో శ్రీ రాజాపాల్ జీపుకు సమీపముగా నిలబడి వున్నారు. సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఆ సందర్భంలో జీపుకు సుమారు 2—3 గజాల దూరంలో నిలువబడి వున్నారు. శ్రీ రాజాపాల్ కాల్పులకు సంబంధించిన ప్రొఫార్మాలో సంతకం పెట్టుతూవున్న సందర్భంలో సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఆ ప్రొఫార్మాను తిరిగి

ముస్లిమ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి ఆరోపణ

"ప్రధానమంత్రికి అధికార దాహం"

మొరాదాబాద్, మే 21 : ప్రధానమంత్రి "అధికార దాహం"తో వున్నారని "దొడ్డి త్రోవన నియంత్రుత్వ పాలనను" ప్రవేశపెడు తున్నారని భారతీయ ముస్లింలీగ్ ప్రముఖ కార్యదర్శి శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్ నిన్నటిరోజున ఆరోపించారు.

శ్రీ సేఠ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సర్వేసులకు, ముఖ్యమయిన పదవులకు, ముస్లింలను దూరంగా వుంచే విధానాన్ని ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా అవలంబిస్తోందని చెప్పారు.

డి. కె. డి., జన సంఘం వంటి పార్టీలు పోషిస్తున్న ప్రభుత్వ సంస్థలకు నిధులుంటం కలదని రైతులకు బాహాటంగా విజ్ఞప్తి చేస్తున్నాయని కాగా, ముస్లింలే జాతీయ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటు న్నట్లు ప్రభుత్వం అనుమానిస్తున్నదని భీ గత్తీయమని ఆయన అన్నారు.

భాష, మత అల్పసంఖ్యాక వర్గాలకు శ్రీమతి ఇందిరాగాంధి న్యాయం చేకూర్చలేక పోయినట్లయితే ఆమె పదవి నుంచి తప్పుకోవడం మంచిదని ఆయన చెప్పారు.

లోహిత్‌ఖండ్ డివిజన్ ముస్లింలీగ్ మరి కొందరు పాల్గొన్న అనంతరం శ్రీ సేఠ్ పత్రికా గోష్ఠిలో మాట్లాడారు.

వందేమాతరం పాడవద్దని విజ్ఞప్తి

మహోన్నత ఆదంతరం జరిగిన బహిరంగ సభలో టిహోర్‌ముస్లింలీగ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కమ్రూద్ మాట్లాడుతూ "వందే మాతరం"గీతాన్ని ఆలపించ వద్దని ముస్లిం లకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతిపాలన నడుస్తున్న సమయంలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఎన్నికలు జరిపి, హరిజనులను తమ అభ్యర్థులుగా నిలబెట్టాలని మహాసభ నిర్ణయించింది. ఆంధ్ర మొదలైన రాష్ట్రాలలో ఉర్దూకు రెండోభాషప్రతిపత్తి ఇవ్వాలని కూడా మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

కేరళ నృత్య కళా సంస్థ ప్రారంభోత్సవం

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుకు సన్మానం

విజయవాడ, మే 21 : విజయవాడ పట్టణంలో కేరళ నృత్య కళా సంస్థ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఎస్. టి. జి. నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీమతి కనకదుర్గ స్వాగతం పలికారు. శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు, వారి సతీమణి శ్రీమతి సుభద్రా దేవులను కేరళ సంస్థవారు శుభకరంగా సన్మానం జరిపారు. సూర్యనారాయణ పట్టుశాలువలు ఇచ్చి సన్మానించారు. శ్రీ రజనీకాంతరావుకు సాహితీగౌరవపట్టాభిషేకం ప్రదానం కూడా గావించారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, మాజీ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ప్రభృతులు పంపిన సందేశాలను సభలో చదివారు.

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గుణ విశేషాలను, పాండితీ ప్రతిభను ప్రశంసిస్తూ శ్రీయుతులు దువ్వూరి వెంకటరమణశాస్త్రి, పుట్టి విశ్వనాథదాసు యడింద్రులబాబు, మాకల చినసత్యనారాయణ, అయ్యంకి తాండవకృష్ణం, కుమారి మంగళగిరి సత్యవాణి, ప్రమీలాదేవులు ప్రసంగించారు. కేరళ సంస్థ అభివృద్ధిలోకి రావాలని కోరారు. శ్రీ రజనీకాంతరావు తమకు జరిగిన సన్మానానికి ఉచితరీతిని సమాధానం చెప్పారు.

శ్రీమతి కనకదుర్గ బృందంవారు సంస్థ తరఫున నృత్య ప్రదర్శనలు గావించారు.

:o:

మంగళగిరిలో మంచినీటి కటకట

హైదరాబాద్, మే 21 : ఆచరణపైన మీరకు 'ఆత్మకూరు చెరువును లోతుచేసి సంటూరు కాలువనుండి నీరు నిల్వయేసి పంపులద్వారా మంగళగిరి పట్టణానికి నీరు నిల్వలు చేయవలసిందిగా శ్రీ గోలి వీరాంజనేయులు, శ్రీ చక్రాల తిరుపతిరాజులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావును కలుసుకుని ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. మంగళగిరి పట్టణంలో ప్రస్తుతం మంచినీటి పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉన్నదన్నారు. పరిస్థితి ఇలాగే సాగితే కొద్దిరోజులలో మరింత అధ్వాన్నం కాగలదన్నారు. పెదవడ్లపూడిలో బోరింగ్ బావులు వేసే పథకంవల్ల పట్టణంలో 3, 5, 6 వార్డులలోని వారికి ప్రయోజనం లేదన్నారు. ఆ పథకం రు. 30 లక్షల వ్యయంతో కూడింది.

:o:

సీతన్నపేటలో నీటిసరఫరా బంద్

విజయవాడ, మే 21 : విజయవాడ సీతన్నపేట ప్రాంతంలో నిన్న ఉదయంనుంచి సాయంకాలం 6.30 గంటల వరకు పంపులలో నీరు సరఫరా కాలేదు. ప్రజలు తీవ్రలేక చాలా ఇబ్బంది పడవలసివచ్చింది. మాతులకద్ద కర్రీ ఎక్కువయింది. మాతులో నీరు కూడా అంతంత మాత్రానే వున్నందు వల్ల కొంత మందికే ఒకటి, రెండు బిందెల నీరు మాత్రమే లభించింది.

దిండిగల్ ఉపఎన్నికలో 70 శాతం వోట్లుపోలు

మధురై, మే 21 : దిండిగల్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధి లోకి వచ్చు నిన్న జరిగిన ప్రత్యేకరకమయిన ఉపఎన్నికలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

నియోజకవర్గం లోని 6.42 లక్షల మంది వోటర్లలో 70 శాతం మంది తమ వోటింగ్ హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ చాల మందకొడిగా సాగింది. సాయంకాలం 5 గంటలకు పోలింగ్ ముగిసింది.

శ్రీ స్వామినాథన్ ప్రకటన

దిండిగల్, మే 21 : నిన్న ఉప ఎన్నికలో 70 శాతం మంది వోటర్లు వోటు వేసినట్లు భారత ఎన్నికల ప్రధానాధికారి శ్రీ టి. స్వామినాథన్ తెలియ జేశారు. పోలింగ్ సుముమరంగా జరిగిందని, ఉప ఎన్నికలో ఇంత సుముమరంగా జరగడం విశేషమని ఆయన అన్నారు. దొంగవోట్ల కేసులు ఎక్కువ లేవనిఆయన అన్నారు. నేడు పోలింగ్ ముగిసే సమయానికి దిండిగల్— పడిపట్టి ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది.

వోటు వేసిన వెంటనే మరణం

మధురై, మే 21 : దిండిగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని మలయంపట్టిలో ఒక మహిళ తన వోటువేసిన వెంటనే ప్రాణాలు విడిచింది. ఆమె పోలింగ్ కేంద్రంలో నుంచి బయటకు రావడంతోటే స్పృహతప్పి పడిపోయి మరణించింది.

:o:

రాజీనామాకు కిసింగర్ సంసిద్ధత

వాషింగ్టన్, మే 21: అమెరికా అధ్యక్షుని సలహాదారు హెన్రీ కిసింగర్ తనపదవికి రాజీనామా చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు నిన్న ఇక్కడ తెలిసింది.

వైట్ హౌస్ సిబ్బంది రెబిలోస్‌లో జరిపే సంభాషణలను "దొంగతనంగా" వినడం జరిగిందన్న ఆరోపణలవల్ల తన నైతిక శక్తి, దెబ్బతిన్నట్లు అధ్యక్షుడు నిక్సన్ భావించినట్లయితే తాను తన పదవికి రాజీనామా చేయగలనని శ్రీ కిసింగర్ అన్నట్లు తెలియవచ్చింది.

ఇరాన్ సైనికదళాలకు అమెరికా శిక్షణ

న్యూయార్క్, మే 21 : ఆధునిక ఆయుధాల ఉపయోగంలో ఇరాన్ సైనిక ఎలా లకు శిక్షణ యివ్వడానికి అమెరికా సైనిక దళాల సభ్యులు ఇరాన్ వెళ్ళినట్లు తెలుస్తున్నది. భారీ హెలికాప్టర్ దళాన్ని ఏర్పాటు చేయటంలో కూడా అమెరికన్ సైనికులు సహాయం చేస్తారు.

అమెరికానుండి సైనిక పరికరాలను, 70 హెలికాప్టర్లను కొనుగోలు చేయడానికి అమెరికా రక్షణ శాఖతో ఇరాన్ షా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏ సంవత్సరాలలో సైనిక సరఫరాలు పూర్తి అవుతాయి.

ట్రాఫిక్ నిబంధనలు గట్టిగా ఆచరణ

ట్రక్కులవారికి మోటారు యజమానుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, మే 21 : కృష్ణాజిల్లా ట్రక్కుయజమానుల సంఘం కార్యవర్గం ఈ నెల 18వ తేదీన సమావేశమై ట్రాఫిక్ నిబంధనలను పాటించవలసిందిగాను అధికారులతో ఈ విషయంలో సహకరించవలసిందిగాను సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ, ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మోటారు యజమానులు జిల్లాలో మోటారు ప్రమాదాలు జరుగకుండా దారి చూడాలని, హోల్‌రోడ్‌ను, హోల్‌స్పీడ్‌ను నివారించాలని సంఘంకోరింది.

గోధుమ సేకరణ తీవ్రతరంగా కొనసాగింపు

న్యూఢిల్లీ, మే 21 : వివిధ రాష్ట్రాలలో గోధుమ సేకరణ కార్యక్రమంయిప్పుడు ఉధృతంగా సాగుతోంది. వర్షాల కారణంగా గత రెండు మూడు రోజులుగా యీ కార్యక్రమం కొంత కుంటు పడింది.

మొన్న శుక్రవారంనాడు దేశంలో వివిధ రాష్ట్రాలలో 92 వేలటన్నుల గోధుమ సేకరణ జరిగింది. దానిలో పంజాబులోనే 66 వేల టన్నులను సేకరించారు.

మార్కెటులోకి మొత్తం 13,44600 టన్నులు గోధుమరాగా దానిలో 98.4 శాతం వరకు సేకరింపబడింది. హర్యానాలో, 3,14,900 టన్నులు గోధుమ మార్కెటులోకి రాగా 2,89,100 టన్నులు సేకరింపబడింది. ఉత్తరప్రదేశ్‌లో 3,12,400 టన్నులు, మధ్యప్రదేశ్‌లో 1,36,800 టన్నుల గోధుమను సేకరించటం జరిగింది.

:o:

జైపూరు నగరానికి పునరుజ్జీవనం

జైపూరు, మే 21 : భారతదేశంలో సుందరనగర నగరంగా ప్రసిద్ధిపొందిన జయపూర్‌నకు తిరిగి పూర్వపు శోభ చేకూర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నగర వాసులకు మొన్న జరిపిన సమావేశంలో ఈ నగరంలో ప్రధాన భవనాలకు మందార రంగు పూయించాలని నిర్ణయించారు.

వాణిజ్య ప్రతినిధులు ఈ కార్యక్రమానికి 2.50 లక్షలు విరాళం యివ్వాలని నిర్ణయించారు.

"భద్రాచలం ఖమ్మం జిల్లాలోనే వుండాలి"

ఖమ్మంజిల్లా పరిషత్ విజ్ఞప్తి

ఖమ్మం, మే 21 : భద్రాచలాన్ని ఖమ్మం జిల్లాలోనే వుంచాలని, తూర్పుగోదావరిజిల్లాకు దానిని బదలాయించరాదని ప్రభుత్వాన్ని కోరుతూ ఖమ్మం జిల్లా పరిషత్ గత గురువారంనాడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ టి. ఆర్. చంద్రం ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"పల్లెటూరి బావ" లో అక్కినేని లక్ష్మి

శ్రేయస్సు చేసిన మంచిపని

తమిళంలో ప్రశంసాదరం పొంది, యిప్పటికీ విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న చిత్రం "అరంగేట్రం."

ఈ చిత్రాన్ని చలం నిర్మిస్తున్నట్లు, నేనే లోగడ వ్రాశాను. "నాయుడు బావ" అని పేరు కూడా పెట్టినట్లు చలం చెప్పగా, పాఠకులకు తెలిసియున్నాను.

చలం కంటె ముందుగా "శ్రీవేంకటేశ్వర వైభవం" నిర్మాత గుళ్లపల్లి నాగేశ్వరరావుకు, తమిళ నిర్మాత తెలుగు హక్కులను, పది వేలు అడ్వాన్సు పుచ్చుకొని యిచ్చియున్నారు. ఆయనకు, చలంకు అంటే యిష్టమేకనే యిలా చేశాడు ఆ నిర్మాత.

ఈ విషయం సీతం చేంబరుకు అందచేశారు, తొలత డబ్బు యిచ్చిన నాగేశ్వరరావు, వాళ్ళు, యిరు పక్షాల వాదప్రతివాదములను సావధానంగా విని, న్యాయం వున్న మనిషికి సాధకంగా తీర్పు నిచ్చారు.

అంటే మొట్టమొదట డబ్బు తిప్పించిన గుళ్లపల్లి నాగేశ్వరరావుకు "అరంగేట్రం" తెలుగు నిర్మాణపు హక్కులు యివ్వాలని తీర్పు యిచ్చారు.

న్యాయ, అన్యాయాలను విమర్శించి, పరీక్షించి, పక్షపాతంగా వ్యవహరించిన చేంబర్ పెద్దలను అభినందించాలి.

"అరంగేట్రం"

ఏడుకొండలవాడి చలవ చిత్రం నిర్మించిన గుళ్లపల్లి నాగేశ్వరరావు తన పెట్టిన రెండవ చిత్రం "అరంగేట్రం."

నాగేశ్వరరావులో ఒక్క సగుణం వుంది. ఆయన వేంకటేశ్వరుణ్ణి నమ్ముతాడు. తన్ను నమ్ముకున్న వాళ్లకు సహాయపడతాడు.

"శ్రీ వేంకటేశ్వర వైభవం" చిత్రాన్ని డైరెక్ట్ చేసిన వి. డి. ప్రసాద్ వేరే తన రెండవ చిత్రాన్ని కూడా చేయిస్తున్నారు నాగేశ్వరరావు.

ఈ ప్రసాద్ దర్శకుడుగా రాణించేందుకు కావలసిన నరుకు, పూనికలు వున్నాయి. ప్రత్యేకాత్మ ఇష్టనికం ఒకటుంది. 'మదరత్న', యమానిజ్ ద్వారా తయారైన వ్యక్తి. ఒక మంచి టెక్నిషియన్ను ఎన్నుకున్న గుళ్లపల్లి అభినందనీయుడు.

"రా-ద్వయం"

"అరంగేట్రం" చిత్రానికి రాజశ్రీ మాటలను, రాజేశ్వరరావు పాటలను సమకూర్చారు. వచ్చే వారం మాటింగు ప్రారంభం. ఛాన్స్ ఇవ్వండి.

"అరంగేట్రం" వ్యవహారంలో తమకు, తమం గారికి ఎలాంటి గొడవలు యేర్పడ లేదు, తమకు న్యాయాన్ని శ్రేష్ఠపరించిన చేంబర్ పెద్దలకు ఎంతయినా ఋణపడి యుండాలని నిర్మాత నాగేశ్వరరావు తెలుపుతున్నారు.

మధుసూదనరావు దగ్గర జాన్సన్

హిట్ పిక్చర్లు తీసిన మధుసూదన శ్రీమత్కి మధుసూదనరావు. ఆయన దగ్గర పని చెయ్యని రచయిత లేడు యింతవరకు "దొంగరాముడు" చిత్రానికి డి. వి. నరసరాజుగారు అంకురార్పణ చేశారు. ఆ చిత్రం విజయ ధ్వంజ మోగించింది. "పూలరంగడు" చిత్రానికి రంగనాయకమ్మ వ్రాసింది. ఆచిత్రం పెద్ద హిట్ అయింది.

"పూలరంగడు" తర్వాత అన్నపూర్ణా పిక్చర్స్ నిర్మించబోతున్న చిత్రానికి మోడుకూరి జాన్సన్ కథ చేస్తున్నారు. ఈ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు. నాగేశ్వరరావు నాయక వేషం ధరిస్తున్న యీచిత్రం షూటింగు ఆగస్టులో ప్రారంభం. నవయుగ విడుదల.

—శ్రీనివాస్

చిత్రి పిక్చర్

షరీఫ్ బద్మాష్

మంచి దొంగనెఱవలు, దొంగ మంచి నెఱవలు, పిల్లిడ్డలూ తుండబట్టే యీ లోకంలో యిష్టి కథలు, విశేషాలు జరుగుతున్నాయి. షరీఫ్ బద్మాష్‌లో దేవానంద్ మంచి ఎంటర్‌టైన్‌మెంట్ యిస్తాడు. హేమమాలిని, హెలెన్ పిల్లిడ్డలు స్ట్రిప్ టీజింగ్ (కళ?). లో పోటీ పడటం వుంది చిత్రంలో. ఇంకా ఏంకావాలి? ప్రేక్షకులకి. ఆర్. డి. బర్మన్ సంగీతం వుంది. కిశోర్ కుమార్ పాటలున్నాయి. సన్ కేతక్ యింటర్ నేషనల్ వారి యీ చిత్రంలో యీ సారి కొత్తగా వచ్చిన విలన్ చాలా వెటరన్ నటుడైన జీనత్. ఒకానొక విమానాన్ని తయారు తేసే పథకం' వున్నదనుకున్న మైక్రో ఫిలిం ఒకటి సంపాదించాలి రెండుమూడు ముఠాలు ప్రయత్నం చేస్తుంటాయి. దాన్ని ఎవరు ఎలా సంపాదించారూ? అన్న వైనం వెండితెరపై చూడాలి. ఈ సినిమాలో కథా నాయిక పాత్ర, సహా ఉదాత్తమయినది గాను కాక పోయినా, దాన్ని హేమమాలిని ఉదాత్తంగా కొంతవరకు సంపాదించింది.

స్ట్రిప్ టీజింగ్‌లో 'షరీఫ్' స్ట్రిప్పింగ్ చూపించింది. కాలక్షేపంగా వుంది. మంచి హేమమాలిని అభిమానులు. పైగా జైల్లో కొన్ని క్షణాలు, చివర కారు చేజింగ్‌లో కొన్ని క్షణాలు కనపడ్డ శత్రువును సిన్హాని దేవానంద్ మార్కెట్ నాలుగ్గా వాడుకున్నాడు.

అజిత్, హెలెన్, భగవాన్ పిల్లంతా, గడుసు మనిషిలా వున్నారు. తేమహాల్ సెంబర్ కంటిన్‌లలో శ్రీ వెంకటరమణా వారు విడుదల చేశారు దీన్ని.

వీరాజీ

INDIAN OIL

ఇండియన్ ఆయిల్ డీలర్‌షిప్పునకు నోటీసు

1. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (మార్కెటింగు డివిజన్)వారు సికింద్రాబాదు "బి" స్టేట్ (జిలకు బ్రాంతర్మైనట్టియు అభివృద్ధి చెందినట్టియు స్థలము) నందు విక్రయ పర్మిటు నమోదుకై విదుల చేయగల దీరగను నియమించదలచి యున్నారు.
2. ఇతర షియములన్నియు సమానమే అయినా, అర్హులైన దేశ రక్షణ సిబ్బంది/వి.సి.యస్. ఉద్యోగులు మరియు మాజీసైనికులకుండు దాత్రిని దరఖాస్తులకు ప్రాధాన్యతయివ్వబడును.
3. ప్రారంభించదలచిన "బి" స్టేటులకు తగిన స్థలమును సాందర్శనియంగా యుండుటకు ఆసక్తిగల పార్టీలు పూర్తి వివరములతో సరియైన యీ క్రింది అడ్రసునకు వ్రాయవలసి చేయగోరవలెను.

ది డిస్ట్రిక్టు మేనేజరు,
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్
(మార్కెటింగ్ డివిజన్)
28—2—9, వాసిబుద్దీన్ బిల్డింగ్,
పోలీస్‌రోడ్, విశాఖపట్నం.

దరఖాస్తులు సాదా కాగితముపై జాగ్రత్తగా భర్తీచేసి పై అడ్రసునకు తేది 21.6.73 నాటికి చేరునట్లు పంపగలరు. ఆ తేదీకి లోపలా దాఖలైన దరఖాస్తులు గమనింపబడవు.

నవ్వుతూ వెలిగించండి
చియనవ్వుతో
కాల్చండి పనామా
ఎలాంటి ఉల్లాసమిచ్చే సిగరెట్టు
Panama 20 CIGARETTES
పనామా
గోల్డెన్ టొబాకోహారి సిగరెట్స్
CT (P)-709-T&I

చాలా అందంగా ఉంది. మీరు తొలి చూపులోనే ప్రేమిస్తారు. అటువంటి పనితనం—మీరెల్లప్పుడూ దీనిని వినగోరుతారు.



మర్ఫీ మెనార్
4-బ్యాండ్
ఎసి మెయిన్స్ రేడియో
మర్ఫీ ఇంటిలో అందరి అభిమానం చూరగొనేదే! మున్న
Simpoes/Mu/44 T&I

సంవత్సరం పొడుగునా చేనేత వస్త్రాలపై రిబేట్: నారాయణప్ప విజ్ఞప్తి

విజయవాడ, మే 21 : పేరుకుపోయిన చేనేత వస్త్రాల నమూనాలు పరిష్కరించటానికై సంవత్సరం పొడుగునా చేనేతవస్త్రాలపై ప్రభుత్వం రిబేటును అనుమతించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ సందా నారాయణప్ప విజ్ఞప్తి యిచ్చుట ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చేనేత వారోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన అధ్యక్షత వహించారు. చేనేత సహకార సంఘాలు పెట్టుబడిలేక బాధపడుతున్నాయి. కాబట్టి వారికి రావలసివున్న రిబేటు సొమ్ము వెంటనే ప్రభుత్వం యిచ్చి చేయాలని కూడా శ్రీ నారాయణప్ప కోరారు.

కంట్రోలు నూలు పంపిణీ విషయంలో ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన విమర్శించారు. నూలు పంపిణీ బాధ్యతను చేనేత కార్మిక సహకార సంస్థలకు అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో ఆంధ్ర చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జింకా వెంకట సుబ్బయ్య ప్రసంగించారు. అధ్యక్షుడు శ్రీ టి. కాపుకృష్ణయ్య సభికులకు స్వాగతం చెప్పారు. బిజినెస్ మేనేజర్ శ్రీ జి. సూర్యం వందన సమర్పణ చేశారు.

:o:

చేనేత కార్మికులకు నూలు సరఫరా

కర్నూలులో 6 జిల్లాల కలెక్టర్లతో శ్రీ వి. కె. రావు చర్చలు

(బ్యూరో విలేకరి)

కర్నూలు, మే 21 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారు శ్రీ వి. కె. రావు నిన్న ఇక్కడ కర్నూలు, కడప, అనంతపూర్, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో చేనేత కార్మికులసమస్యల గురించి చర్చించారు. సర్కిల్ ప్రాతిపదికపై చేనేత కార్మికులకు నూలు సరఫరా గురించి వారు చర్చలు జరిపారు. అన్ని జిల్లాలలో నూలు పంపిణీ న్యాయంగా జరగడానికి వీలుగా పంపిణీ కేంద్రాలను ప్రారంభిస్తారు. ఈ సమావేశంలో కలెక్టర్లు శ్రీయుతులు టి. ఎల్. ఆర్. రావు కర్నూలు, టి. ఆర్. ప్రసాద్ ఒంగోలు, పోలియ నెల్లూరు, చంద్రమౌళి కడప, టి. బాలకృష్ణ అనంతపూర్, వాల్మయితన్ చిత్తూరు—చేపేత శాఖ డైరెక్టర్ శ్రీ మాదకొండయ్య, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

శ్రీ వి. కె. రావు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి 15 లక్షల కిలోల నూలు కేటాయింపబడిందని, ఈ కోటా భవిష్యత్తులో పెరగబడవని ఆశిస్తున్నామని అన్నారు.

రాజ్యసభ ఉపాధ్యక్ష వర్గం : వి.బి.రాజుకు అవకాశం

న్యూఢిల్లీ, మే 21 : రాజ్యసభ ఉపాధ్యక్ష వర్గంగా ఈ క్రింది వారిని అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పాఠక్ నియమించారు : శ్రీ ఎస్. ఎన్. మిశ్రియిస్వామి (డి.ఎం.కె.), శ్రీ పూరబి ముఖోపాధ్యాయ, శ్రీ వి. బి. రాజు (కాం.), శ్రీ యోగేంద్రశర్మ.

డిపాజిట్లపై కమిషన్ చెల్లింపు

సెంట్రల్ బ్యాంకులోని అవకతవకలపై సి. బి. ఐ. దర్యాప్తు

బొంబాయి, మే 21 : సెంట్రల్ బ్యాంకు వారు డిపాజిట్లపై కమిషన్ చెల్లించడంలో జరిగిన అవకతవకలను గురించి కేంద్ర గూఢచారి సంస్థ (సి. బి. ఐ.) దర్యాప్తుచేస్తున్నదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్నటిరోజున చెప్పడించారు.

సెంట్రల్ బ్యాంకు జాతీయం చేయబడిన బ్యాంకులలో ఒకటి.

బ్యాంకు చెల్లించిన మొత్తం తక్కువే అయినప్పటికీ లావాదేవీల స్వరూపం చాలా "శీఘ్రమయినదిగా" వున్నదని ఆర్థిక శాఖ ప్రతినిధి అన్నారు.

రు. 6.50 కోట్ల మేరకు డిపాజిట్లను సేకరించడానికి సెంట్రల్ బ్యాంకుకు 1.33 లక్షలకు కమిషన్‌గా చెల్లించినట్లు అర్థం అవుతున్నది.

డిపాజిట్ల విషయంలో ధర్మాదాయ సంస్థలు మినహా మిగిలిన వారికి కమిషన్ యివ్వడాన్ని రిజర్వు బ్యాంకు నిషేధించివున్నా

యు. పి. ఎం.ఎల్.ఏ. కాల్చివేత

ఆగ్రా, మే 21 : ఉత్తరప్రదేశ్ శాసన సభలోని ఇండిపెండెంట్ సభ్యుడు ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ రాజారాంయాదవ్‌ను ఇక్కడకు 50 కిలో మీటర్ల దూరంలో వున్న ఫిరోజాబాద్ నియోజకవర్గంలో ఎవరో కాల్చివేసినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. శ్రీ యాదవ్ ఫిరోజాబాద్ నియోజకవర్గం నుంచే ఎన్నికయ్యారు. కుటుంబ వ్యవహారాలలో రంజర్‌సింగ్ అనే వ్యక్తితోడు ఆతని అనుచరులతోటి యాదవ్ ఉగాదా పండుగ నాడు ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

:o:

విజయవాడ మద్రాసు పాసింజర్ పునరుద్ధరణ

హైదరాబాద్, మే 21 : భారత రైల్వేస్ విజయవాడ సెక్షన్‌లో మధ్య రద్దు చేయబడిన 78, 77 విజయవాడ మద్రాసు పాసింజరు రైళ్లను, హైదరాబాదు, గుంతకల్ మధ్య రద్దు చేయబడిన 230, 229 హుబ్లీ—గుంతకల్ రైళ్లను తిరిగి నుండి ప్రవేశపెడ్డరించబడుతున్నట్లు దక్షిణ రైల్వే ప్రతినిధి వీరు తెలియజేశారు.

ఢిల్లీలో అల్లరులు : కాంగ్రెసు జనసంఘ కార్యకర్తల కొట్లాట

న్యూఢిల్లీ, మే 21 : ఢిల్లీ మేయర్ పదవి సంస్థలో ఇజారుకోడ్‌వార్డులకు నిన్న ఉప ఎన్నిక జరిగిన సందర్భంగా కాంగ్రెసు జనసంఘ్ కార్యకర్తల మధ్య నిన్నటి ఢిల్లీలో పెద్దఎత్తున కొట్లాటలు జరిగాయి.

కొట్లాటలు సందర్భంగా ఒక జీపును తగులబెట్టారు. దుకాణాలను లూటీచేశారు. 2000 మంది మూకలు యీ చర్యలు జరిపారు.

నిన్న సాయంత్రం పోలింగ్ పూర్తి అవటానికి ఏమాత్రం కొద్దిసేపటికి రాళ్లు, ఆయుధాలు చేతపట్టుకుని మూకలు దండెగాలు ప్రారంభించారు. కాంగ్రెసు పార్టీ వారి గుడారం ఒకటి తగులబడిపోయింది.

పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి మూకలను చెదరగొట్టారు. పోలీసులు మొత్తం 26 రౌండులు పేల్చారు.

కొట్లాటలలో అనేకమంది గాయపడ్డారు. ఇద్దరు పోలీసులతో సహా ఆరుగురు వ్యక్తులను అనుమతితో చేర్చారు.

అల్లర్ల సందర్భంగా 10 మందిని అరెస్టు చేశారు. ముగ్గురు స్త్రీలతో సహా 13 మందిని తప్పు పట్టి వేయడానికి ప్రయత్నించినందుకు నిర్బంధించారు.

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. వైశాఖ బ. పంచమి, 1973 వ సం. మే 22 మంగళవారం: మంగ: బ. పంచమి: రా. 10.42, ఉత్తరాషాడ: రా. 2.46, వర్జ్యం: ఉ. 8.53 మొదలు 10.40 వరకు.

1973 వ సం. మే 23 బుధవారం: బుధ: బ. షష్ఠి: రా. 12.33, శ్రవణ: తె. 5.08, వర్జ్యం: ఉ. 7.09 మొదలు 8.55 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకుమికి
సురాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. వైశాఖ బ. పంచమి.
మంగళవారం

నదీజలాలు

కావేరి, కృష్ణ, గోదావరి నదుల జలాలకి సంబంధించిన తగాదాలు కొత్తవేమీ కాదు. అసలు ఒక నది నీరు ఎంత లభ్యం అవుతుందన్న విషయంమీదనే చాలా వాగ్వివాదం జరుగుతూ ఉంటుంది. ఇటీవలే ఢిల్లీలో సమావేశమయిన కేరళ, తమిళనాడు, మైసూరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒక అంచనాల కమిటీ తయారుచేసిన లెక్కలని స్వీకరించారుట. ఇక నీటి పంపకం సవ్యంగా జరిగేదీ లేనిదీ ముందు ముందు గాని తెలియదు. ఒక్కొక్క రాష్ట్రంలో ఎన్ని వికరాలు కావేరీ జలాలతో పాగుబడి అవుతున్నాయన్నది వివాదాస్పదంగానే ఉంటోంది. ఈ ఏకరాల సంఖ్య సరిగ్గా తెలిసినప్పటికీ జలాల కేటాయింపు ఏ విధంగా చెయ్యాలన్నది అంత తేలికగా తేలే విషయం కాదు. 1924 నవ్వందం తమిళనాడుకే అత్యధిక లాభకరంగా ఉంటూ వచ్చిందని మైసూరులో ఎందరో నమ్ముతున్నారు. అందుచేత కావేరి జలాల తగాదా అంత సులభంగా తీరదని అనిపిస్తుంది.

కృష్ణ, గోదావరీ నదుల జలాల వివాదాలని రెండు ట్రిబ్యునల్‌లు పరిశీలిస్తున్నాయి. నర్మదా నది జలాలని గురించి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు రెండు రాష్ట్రాలకీ నచ్చక ఆ రాష్ట్రాలు సుప్రీం కోర్టుకి వెళ్లాయి. మొత్తంమీద అన్ని నదుల జలాలని గురించీ తగాదాలు, పేచీలు ఉన్నాయి. దేశంలోని నదులన్నీ భారతదేశం అంతటికీ చెందిన ఆస్తులని ప్రకటించి తదనుగుణంగా సమస్యలని పరిష్కరించాలని కొందరు సూచిస్తున్నారు. ఇది ఆచరణలో వీలవుతుందా, వీలవదా అని జాగ్రత్తగా పరిశీలించి చూడటం అవసరం. ప్రణాళికలని తయారు చేసేవారు అన్ని ప్రాంతాల వారికీ సమానంగా లాభకరంగా ఉండే పథకాలనే తయారు చేస్తారు. కాని దేశంలో వెనుకబడి ఉన్న ప్రాంతాలు ముందుకి రావటంలేదు. ప్రాంతీయ వ్యత్యాసాలు అధికం అవుతున్నాయి. రాజకీయాలపలన అయి ఉండవచ్చు; కేంద్రంలో అధికారంలో ఉన్నవారు వివిధ ప్రాజెక్టుల విషయంలో అంత నిష్పక్షపాతంగా వ్యవహరించలేక పోతున్నారు.

నదీజలాలు కేంద్రాధికారం కిందకి వెళ్లిపోయినట్లయితే జరుగవలసిన పనులు కొన్ని జరుగకుండా ఆలస్యం అయి, చివరికి అందరూ నష్టపోయే ప్రమాదంఉంది. రాజకీయవర్గాలు కేంద్ర ప్రభుత్వం మీద అన్నిరకాల వత్తిడులనీ తీసుకురావటానికి ప్రయత్నించవచ్చు. ప్రాంతీయాభిమానాన్ని వినియోగించుకొనటానికి వెనుదీయని రాజకీయవాదుల సంఖ్య ఎప్పుడూ తక్కువ ఉండదు కనుక ఇప్పుడు ఒక విధంగా వ్యక్తం కావచ్చు. ట్రిబ్యునల్ అంతన్యాయంగా ఉండదనే ఆరోపణ ఈ నాటిది కాదు. న్యాయస్థానాలలో అప్పీళ్లు పడటమే దీనికొక పెద్ద నిదర్శనం. అధికారంలో ఉన్నవారు కొందరు కొన్ని ఏర్పాట్లు చేసినంతమాత్రాన అని అందరికీ సంతృప్తికరంగా ఉంటాయనుకొనటం ప్రారపాటు. న్యాయస్థానాలు అధికారంలో ఉండేవారు చెప్పినట్లు నడుచుకొనాలనే సూచన కొంతకాలంగా తరచు వినపడుతూందంటే అతిశయోక్తి కాదు. ఇటువంటి సిద్ధాంతాలకి మంచి ప్రచారం లభించిన తరువాత న్యాయమూర్తులు చిత్తశుద్ధితో ఇచ్చిన తీర్పులు కూడా కొందరికి అనుమానాలు కలిగించేట్లుగా ఉండవచ్చు. నదీజలాల వివాదాలని తీర్చేందుకు సులభపద్ధతి ఏమీ ఉండజాలదు.

ఇజ్రేలీ దురాక్రమణ ఛాయలు తొలగాలి: స్వరణ్‌సింగ్ ఉద్ఘాటన

డామాస్కస్, మే 21: అరబ్ ప్రపంచంలో మామూలు జీవన పరిస్థితి నెలకొనేందుకు వీలుగా ఇజ్రేలీ దురాక్రమణ ఛాయలు తొలగింపబడాలని తమ దేశం విశ్వసిస్తున్నదని భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

సిరియాలో మూడు రోజులపాటు అధికార పర్యటన జరిపేందుకు శ్రీ స్వరన్‌సింగ్ ఇక్కడకు వచ్చారు.

అరబ్‌ల లక్ష్యం న్యాయమైనదని మేము భావిస్తున్నందున, అంతర్జాతీయ వేదికలలోను, ఐక్యరాజ్యసమితిలోను మేము ఎప్పుడూ దానిని బలపరుస్తూ వచ్చామని, ఇక ముందుకూడా బలపరుస్తామని శ్రీ స్వరన్ సింగ్ అన్నారు.

ఈ దురాక్రమణను భారత్ గట్టిగా వ్యతిరేకిస్తుందని, వతరుల భూ భాగం ఆక్రమణకు బలప్రయోగాన్ని ఖండిస్తుందని ఆయన అన్నారు.

విబంధవిధానంలో అన్ని అంతర్జాతీయ రంగాలలోను భారత్, సిరియాల మధ్య హితంగా కలిసి కృషి చేస్తున్నవని ఆయన అన్నారు.

తన సిరియా పర్యటన లక్ష్యంపై ఒక ప్రశ్నకు శ్రీ స్వరన్‌సింగ్ బదులు చెబుతూ, ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలను గురించి, ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధిని గురించి తాను చర్చలు జరపగల నన్నారు.

కాన్పూర్, మే 21: కాన్పూర్—ఢిల్లీల మధ్య రూజు ఎక్స్‌ప్రెస్‌వలె అదనంగాఒక రైలును నడపడానికి రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా అంగీకరించారు.

8 మంది మైసూరు శాసనసభ్యులు

పి. సి. పి. చే సంజాయిషి నోటీసు

బెంగుళూరు, మే 21: మైసూరులోని అర్సు మంత్రివర్గంపై ఆరోపణలుచేస్తూ ప్రధానమంత్రికి విజ్ఞప్తి పత్రం ఇవ్వడానికి గాను గత ఆదివారంనాడు ఢిల్లీకి వెళ్లిన ఏడుగురు శాసనసభ్యులకు, ఒక శాసనమండలి సభ్యునికి మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజాయిషి నోటీసులు జారీ చేశారు.

తమ ఢిల్లీ ప్రయాణ ఉద్దేశాన్ని గురించి పత్రికలవారికి తెలియజేసినందుకు వారిపై క్రమశిక్షణచర్య ఎందుకు తీసుకోరాదో ఈ నెల 23 లోగా సంజాయిషి ఇవ్వవలసినదిగా ఈ నోటీసులో కోరినట్లు తెలిసింది. వీరు పంపే సమాధానాలను పరిశీలించడానికి ఈ నెల 3వ కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఢిల్లీకి వెళ్లిన శాసన సభ్యులు ఎనిమిది మంది మొన్న రాత్రి తిరిగి వచ్చారు. పార్లమెంటరీ బోర్డు అధ్యక్షురాలు ప్రధాని అయిన శ్రీమతి గాంధీకి విజ్ఞప్తి పత్రం ఇవ్వడం పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడం కాదని వారు నిన్న చెప్పారు. తమకు ఇంతవరకు ఈ నోటీసులు రాలేదని అయితే అది నిజమయ్యే పక్షంలో ప్రత్యక్ష సంఘర్షణకు కొందరు స్వార్థపరులు ఈ పంథాను అవలంబించినట్లు స్పష్టమవుతుందన్నారు.

హిందూ అవిభాజ్య కుటుంబముపై ఆదాయపు పన్ను ప్రభావము

2

అత్యధిక పన్నురేటును తగ్గించలేదు

వాంచూ కమిటీ అత్యధిక పన్నురేటును 75 శాతంకు తగ్గించవలెనని సిఫారసు చేసెను. పైన తెల్పిన ఆదాయపు పన్ను రేట్లు ప్రకారము అత్యధిక పన్నురేటు 97.75 శాతం. దీనినిబట్టి కమిటీ సిఫారసునకు ప్రభుత్వము గుర్తింపు ఇవ్వలేదని తేలుచున్నది. పన్ను చెల్లింపు దారులు పన్ను తప్పించుకొనుటకు ప్రయత్నించుటకు ప్రథమ కారణము ఎక్కువ పన్ను రేట్లు. ఈ విషయమును ప్రభుత్వము గుర్తించనిచో ఇప్పుడు ప్రవేశపెట్టబడిన మార్పులు పన్ను తప్పించుకొను విధానము ఇంకా అభివృద్ధి చెందుటకు దోహదము చేయును.

మార్జిన్‌లో వున్నవారు

పైన తెల్పిన దానినిబట్టి గుర్తింపబడిన హిందూ అవిభాజ్య కుటుంబములోని ఒకవ్యక్తి ఆదాయము రు 5,000కు ఒకరూపాయి దాటినను సదరుకుటుంబము ఎక్కువ ఆదాయపు పన్నుసుకట్టవలసి వచ్చుచున్నది. మార్జిన్‌లో నున్న హిందూ అవిభాజ్య కుటుంబమునకు ఏవిధమైన గుర్తింపూ లేదు.

ఉదాహరణకు ఒక గుర్తింపబడిన హిందూ అవిభాజ్య కుటుంబముయొక్క ఆదాయము రు. 40 వేలు అనుకొనుము. సదరు కుటుంబములోని ఒక వ్యక్తిగవర్నమెంటు హాస్పిటల్‌లో డాక్టరుగా ఉద్యోగము చేయుచూ, రు 5,400 జీతము క్రింద పొందుచున్నాడని అనుకొనుము. ఆ వ్యక్తి ఆదాయపు పన్ను క్రింద కిట్టువలసినది రు 44లు మాత్రమే. కాని సదరు గుర్తింపబడిన హిందూ అవిభాజ్య కుటుంబము, కుటుంబములోని వ్యక్తి రు. 5,000కు పైబడిన ఆదాయము పొందుచుండుట కారణముగా, రు 3450 (మూడువేల నాలుగువందల ఏబది రూపాయలు)లు సర్‌ఛార్జితో సహా), ఆదాయపు పన్ను క్రింద అదనముగా కట్టవలసివచ్చుచున్నది.

అనగా కుటుంబములోని వ్యక్తి రు.5,400కు బదులు రు5వేలు మాత్రమే జీతము క్రింద పొందియున్నచో సదరు కుటుంబము కట్టవలసిన ఆదాయపు పన్ను రు 3,450లు తగ్గియుండెడిది. దీనినిబట్టి కుటుంబములోని ఒకవ్యక్తి మినహాయింపును మించి రు400లు సంపాయించుటచే కుటుంబమునకు రు.3450లు అధికముగా ఆదాయపుపన్ను పడుచున్నది. కుటుంబములోని వ్యక్తి ఆదాయము రు 5,400 కు బదులు రు 5,001 అయిన కుటుంబము కట్టవలసిన ఆదాయపుపన్నులో మార్పు ఏమీ ఉండదు. ఒకవేళ కుటుంబములోని వ్యక్తి రు. 5,000కు పైబడిన తన వ్యక్తి గత ఆదాయమును అనగా రు 400లు ఆదాయపు పన్నుశాఖకు కిట్టినను, అతనికుటుంబము కట్టవలసిన ఆదాయపు పన్నులో మార్పు ఉండదు. కాని సదరు వ్యక్తికి ఆదాయపు పన్ను కిట్టవలసిన పనిలేదు.

